


# జానపద నవలా సమ్రాట్
# దాసరి సుబ్రహ్మణ్యం
# కథలు



## Dasari Subrahmanyam works - Publication

## *Appeal*

Dear Friends :

I am in the process of collecting all stories of Sri Dasari Subrahmanyam garu - to the extent possible - with an optimistic view of getting them printed in a book form with the financial assistance of like minded friends. So far collected 37 stories.

Apart from the Anthology of Short Stories, it is now contemplated to publish *'Agnimaala'* (Jaanapada Navala) serialized in Yuva - Telugu Monthly during Jan - Nov, 1975 and his 13th Janapada Navala *'Mrutyuloya'* published in Bommarillu (Sept, 1971 - Nov, 1974), in Color, also, depending upon availability of adequate Funds.

It is proposed to release the book(s) on 27th January, 2011 (first anniversary of Sri Dasari) at Hyderabad.

*The Project, with very high budget, is so designed to involve all the admirer's of Sri Dasari garu.*

Those who are interested may contribute a minimum of Rs.1000/- but not exceeding Rs.9999/- each enabling others to participate in the Project. Cheques/DD's to be made in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD' and sent *(by 15th January, 2011)* to :

VAHINI BOOK TRUST
1-9-286/2/P ; VIDYANAGAR
HYDERABAD - 500 044

You may please inform the Project details to like minded people also.

with best wishes

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 11. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 12. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 13. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 14. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 16. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 17. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 18. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 19. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 20. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 21. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 22. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 24. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 25. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 26. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 27. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 28. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 29. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 30. | చంద్ర కార్టూన్లు | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 31. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 32. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 33. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 34. | శంఖారావం | తురగా జయశ్యామల | ... | రు. 80-00 | రు. 70-00 |
| 35. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 36. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 37. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 38. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 39. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 40. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | ... | రు. 150-00 | రు. 130-00 |
| 41. | శ్రీసుభా కథలు | శ్రీసుభా | ... | రు. 150-00 | రు. 130-00 |
| 42. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 43. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 44. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 42. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

సంపుటి: 10
సంచిక : 9
డిసెంబరు : 2010

# రచన ఇంటింటిపత్రిక

217

పేజీలు : 100
వెల :
₹ 25/-

ముఖచిత్రం : మాటల మాంత్రికుడు పింగళి నాగేంద్రరావు ముఖచిత్రం : చంద్ర

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర) ; హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : పింగళివారి నాటకాలు
- ఇంద్రగంటి శ్రీకాంతశర్మ 71

## కథలు

దేశానికన్న....
- బోడపాటి రమేష్ 28

కథాప్రహేళిక కథ :
మనిషి మరక
- డా. ఎ. సుబ్బారావు 30

కథాపీఠం కథ :
నువ్వే నేను, నేనే నువ్వు
- పులిగడ్డ విశ్వనాథరావు 37

కథాపీఠం కథ :
దాడి
- అర్నాద్ 48

యుగధర్మం నవ్వింది
- ఎలక్ట్రాన్ 57

కథాపీఠం కథ : బర్రె పోనాదండి
- భమిడిపాటి గౌరీశంకర్ 65

అవనిలో సగం
- పి. ఐశ్వర్య 86

## శీర్షికలు

ఉత్తరరచన 6

పజిలింగ్ పజిల్ – 217
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం – వసుంధర 41

రచనాసమీక్ష – విహారి ; డి.వి. 92

## సీరియల్ రచనలు

ఉల్లాసంగా....ఉత్సాహంగా....
- వసుంధర 12

మన ప్రాచీన సాహిత్యం - చరిత్ర
- కవనశర్మ & సత్యశారద 61

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 82

అమెరి 'కాకమ్మ' కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

### వచ్చే సంచికలో .....

దాసరి సుబ్రహ్మణ్యంగారి గురించి సరికొత్త విశేషాలు : దాసరి వెంకటరమణ
కథాగతం శీర్షిలో మాడపాటి హనుమంతరావుగారి కథ

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమాయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*

'హంసలేఖ'


*The Only Magazine Administered by Writers*

*సాహసంశాయరా ఢింభకా!*

*ప్రేమకోసమై వలలో పడెనే....*

*హై హై నాయకా!*

*అసమదీయులు - తసమదీయులు*

*ఆడువారి మాటలకూ అర్థాలే వేరులే...*

*హలా....ఓ హలా!*

.....ఇలా రాసుకుంటూపోతే ఈ సంచిక పేజీలన్నీ నిండిపోతాయి. ఇంకా ఎన్నో మరెన్నెన్నో మిగిలిపోతాయి కూడానూ!

నాలుగైదు దశాబ్దాలు గడుస్తున్నా ఇలాంటి పదప్రయోగాలు తెలుగువారందరి నోళ్లలో ఈనాటికీ నానుతున్నాయంటే వాటి సృష్టికర్త ప్రతిభాపాటవాలు తేటతెల్లమౌతవి. సరికొత్త పదప్రయోగాలు చేయడం, అలతి అలతి పదాలతో అనన్య భావాలను పలికించడం ఒక్క పింగళి నాగేంద్రరావుగారికే చెల్లింది. ఆయన 'విజయా' వారి ఆస్థాన విద్వాంసుడు కావడంతో ఆ సాహిత్య సృష్టికర్త పేరు సామాన్యుల నోళ్లలో నానలేకపోయింది. అందుక్కారణం 'విజయా' బేనర్ వారి కళాకారులందర్నీ డామినేట్ చేయడమేనేమో!

ఆయన రాసిన అనేక పాటల పల్లవుల, చరణాలతో తర్వాతి కాలంలో అనేకానేక సినిమాలు రూపొందించబడటం ఆ విద్వన్మణి పాండితీ ప్రకర్షకు నిలువుటద్దం!

ఆయన రాసిన మాటలే కాదు, ప్రతీ పాటా ఒక రసగుళిక! ఇన్నేళ్లు గడిచినా ఆ పాటలు వింటుంటే తన్మయత్వంతో మనసు పులకరించి ఒళ్లు మరిచిపోతాం! ఆ పాటలను 'హమ్' చేయకుండా ఉండగలగడం అసాధ్యం!

ఇదంతా ఎందుకు తల్చుకోవాల్సివచ్చిందంటే, పింగళివారు సినీరచయితగానే కాక తొమ్మిది అపురూప నాటకాలు రాసిన నాటకకర్త కూడా అని చెప్పడానికి ఉపోద్ఘాతంగా!

ఆ నాటకాలన్నింటినీ అనేకానేక వ్యయప్రయాసలకోర్చి భరద్వాజగారు సంపుటీకరించి అగ్రి గోల్డ్ వారి సౌజన్యంతో పుస్తక రూపంలో ప్రచురించేరు. తెలుగు సాహితీప్రియులందరికీ ఇదొక అపురూప కానుక!

ఈ తొమ్మిది నాటకాల గురించీ సుప్రసిద్ధ సాహితీవేత్త ఇంద్రగంటి శ్రీకాంతశర్మగారు రచించిన సమగ్ర పరిచయ వ్యాసం రచనాభిమానులను అలరించగలదని విశ్వసిస్తున్నాం!

పింగళివారి అసామాన్య ప్రతిభావ్యుత్పత్తులకు 'హై హై నాయకా!' అని మనస్ఫూర్తిగా జేజేలు పలకడం కన్నా మరో మెచ్చుకోలు మరేముంటుంది!?

**217**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

## ఉత్తరం రచన

మీరు పంపిన రచన కాంప్లిమెంటరీ కాపీ అందింది.

దాన్లో నా కథ 'బంగారు పిచ్చుక'ను చూసుకొని– చాలా ఆశ్చర్యానికీ, ఆనందానికీ గురయ్యాను.

బంగారు పిచ్చుకకు బహుమతినిచ్చి, ప్రోత్సహించినందుకు చాలా సంతోషం.

మీకు హృదయపూర్వక ధన్యవాదాలు.

శిరంశెట్టి కాంతారావు గారి కథ గంధపుచెక్కలు చాలా బాగుంది.

ఔషధ కంపెనీల అమానుష ప్రయోగాలూ, అధర్మ వడ్డీల మైక్రో ఫైనాన్సులూ, పాలకుల అరకొర పథకాలూ బడుగులను ఏ విధంగా బలి తీసుకుంటున్నాయో కళ్లకు కట్టించారు.

ఫలితాలను మీరు ప్రకటించిన తీరును బట్టి చూస్తే– వచ్చిన, ఎంపికైన కథలు మీకు సంపూర్ణ సంతృప్తిని ఇచ్చినట్టు అనిపించలేదు. ఆ విషయాన్ని కూడా పేర్కొని ఉంటే నాలాంటి ఔత్సాహికులకు మార్గదర్శకంగా ఉండేది.

ఇక ఈ సంచికలో మొదటి కథగా వచ్చిన 'పార్టీ మనిషా? కాదా?' వట్టి ఆక్రోశంలా ఉంది.

వాస్తవానికి ఇప్పుడు అమెరికాలో చదవటానికీ, అక్కడి వెళ్లటానికీ, ఉపాధి పొందటానికీ కమ్యూనిస్టులు అభ్యంతరం చెప్పరు. ప్రపంచీకరణ యుగంలో చాలామంది వెళుతున్నారు, వస్తున్నారు కూడా! ఈ కథలో కీలకమైన పాత్ర పేరు ఏకంగా పుచ్చలపల్లి సుందరయ్య. ఆయన అమెరికాను చూసీ, అక్కడి కార్మికుల స్థితిగతులను చూసీ ఆనందపడిపోయారా? కమ్యూనిస్టులు చూసేదీ, కోరేది కేవలం కార్మికుల వేతనాల గురించి మాత్రమేనా? వ్యక్తిగత ఆక్రోశాన్ని కథగా రాసుకోవటం తప్పు లేదు కానీ, దానిని రచనలాంటి విలువైన పత్రికలో ప్రచురించటం సముచితం అనిపించలేదు. ఈ కథను గతంలో నేను కౌముదిలోనో, ఇంకెక్కడో చదివినట్టు గుర్తు!

**ధన్యవాదాలతో..,**

**– సత్యాజీ.**

నా కథ మీద అభిప్రాయాన్ని వ్యక్తం చెయ్యడానికి సమయాన్ని వెచ్చించినందుకు 'సత్యాజీ'గారికి ధన్యవాదాలు. అయితే, వారు వాడిన పదం 'ఆక్రోశం' కథలోని ఏ భాగానికి ఎలా వర్తిస్తుందో వివరించివుంటే సరైన జవాబు నివ్వడానికి వీలయ్యేది. వ్యక్తిగత ఆక్రోశాలని ఎలా వ్యక్తం చేసుకోవాలి అన్నది లేఖకుని అభిప్రాయం గనుక, వసుంధరగారు పలుమార్లు సాహితీవైద్యంలో చెప్పినట్లుగా అన్ని అభిప్రాయాలూ అమూల్యమైనవే అయినా, వ్యక్తిగత అభిప్రాయాలు వాదోపవాదాలకు తగవు గనుక ఇంతకంటే వివరణ నివ్వడానికి అవకాశాన్ని పొందనందుకు విచారిస్తున్నాను. ఇక వారి ప్రశ్నలకు జవాబులు – మొదటి ప్రశ్నకు కథలోనే జవాబు వున్నదని స్వాభిప్రాయం. రెండవది : ఫాక్టరీ ఫ్లోర్ మీద పనిచేసే కార్మికునికీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కీ ఒకే వేతనమున్నప్పుడు అది సమసమాజం ఎందుకు కాదో, లేక సమసమాజ నిర్మాణానికి ఎందుకు దారితీయదో సత్యాజీగారు ఆలోచించివుంటే బావుండేది. చివరగా, వారు చెప్పినట్లుగా, ఈ కథ 'కౌముది'లో ప్రచురింపబడుతుందని నేను ఈ కథని 'రచన'కు ప్రచురణకి పంపుతునప్పుడే తెలియజేశాను.

– తాడికొండ కె. శివకుమార శర్మ

### నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. నవంబరు, 2010 'రచన'లో ప్రచురింపబడిన* – **'స్నూపి'– గంధం యాజ్ఞవల్క్యశర్మ ; 'మనిషి లోపల' – వి. రామలక్ష్మి** – కథలను బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. *బహుమతి పొందిన రచయితలకి అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను ఆయా కథకులకు పంపడం జరిగింది.* – సంపాదకుడు

అరుణ గ్రహంలో ఇదివరలో మానవ మనుగడ ఉందో లేదో గానీ నాలుగవ సహస్రాబ్దిలో మానవుడి మనుగడ సాధ్యమే అన్న ఆలోచనకు అపురూప కాల్పనిక రూపమే ఈ నవల!

యాభైయేళ్ల నవయవ్వన భూలోక యువకుడు హనీ కలల్లో కనబడి రా రమ్మని అరుణ భూముల అతిలోక సుందరి సయోనీ ఎందుకు వేధించింది? అక్కడికి చేరిన హనీ అంతర్‌గ్రహ పోరాటాల్లో ఎందుకు పావుగా మారాడు? అత్యాధునిక మారణ యంత్రాల, మంత్రతంత్రాల నడుమ హనీ తన రోబట్ యు-7776 సహకారంతో చేసిన సాహస కృత్యాల విన్యాసాలు అడుగడుగునా అచ్చెరువు కలిగిస్తాయి.

ఐసిసియు, బైబై పోలోనియా, ది ఎపిడమిక్ (hyd.virus) లాంటి మెడికల్ సైన్స్ ఫిక్షన్ సీరియల్ నవలల (ట్రయోలజీ) రచయిత డాక్టర్. చిత్తర్వు మధు రాసిన మరో మనోహర నవల ఇది! రచనా కాలం - 2009!!!

## వచ్చే సంచికలో......




# కుజుడి ఆక్రమణ!

- 2030లో అంగారకుడిపై మంచుగుహల కోసం శోధన
- వన్‌వే వ్యోమనౌకతో ముందుగా నలుగురిని పంపే యోచన
- ఆ తరువాత వారికి భూమి నుంచి సరఫరాలు
- అనంతర కాలంలో కుజుడి పైకి వెళ్లి వచ్చే రాకెట్లు
- భవిష్యత్‌లో భూమికి కాలనీగా కుజుడు





వాషింగ్టన్, అక్టోబర్ 29:

కుజగ్రహంపై ఇల్లు కట్టుకుంటారా? అక్కడే వ్యవసాయం చేసుకుని జీవిస్తారా? మీ సంతతిని అక్కడ వృద్ధి చేసుకుని మానవ సామ్రాజ్యాన్ని మార్స్‌పై స్థాపిస్తారా? అయితే.. అచ్చు మీలాంటి వారి కోసమే నాసా వారు వెదుకుతున్నారు. మీతో పాటు మరో ముగ్గురుంటే రెండు వ్యోమనౌకల్లో కొన్ని రోజులకు అవసరమైన ఆహారం ఇతర సామగ్రి ఇచ్చి మార్స్‌కు సాగనంపుతారు. అప్పటి నుంచి సమయానుసారం భూమినుంచి అవసరమైన సరఫరాలు పంపుతుంటారు. వ్యోమగాములు ఎంచక్కా, అక్కడే కాపురం చేసుకుంటూ, వ్యవసాయం వంటి వాటిని చేసుకుంటూ మార్స్‌ను ఆక్రమించుకుని జీవించవచ్చు. అయితే.. అలా వెళ్లిన వ్యోమగాములు అక్కడ ఒంటరిగా ఎక్కువ కాలం ఉండరు. భూమి నుంచి మరింత మంది అక్కడికి వారికి తోడుగా వెళతారు. ఇందుకోసం తయారయ్యే వ్యోమనౌకకు వందేళ్ల జీవతకాలం ఉంటుంది. దాని తయారీకి అయ్యే సొమ్ము కూడా తక్కువేం కాదు. సుమారు 10 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 46,000 కోట్లు) ఖర్చవుతాయని అంచనా. అయితే.. ఈ శ్రమ వృథా కాబోదు. ఇలా వెళ్లిన మనుషులు కుజగ్రహంలో మానవ జాతి కాలనీలు నిర్మించుకోవడానికి దోహదపడిన వారవుతారు. భవిష్యత్‌లో కుజగ్రహానికి వెళ్లి రాగల రాకెట్లు వచ్చిన తరువాత రానుపోనూ ప్రయాణం సుమారు ఎనిమిది లేదా తొమ్మిది నెలలకు తగ్గుతుందని అంచనా. అప్పుడు సులభంగా రాకపోకలు సాగించి మార్స్ మీది కాలనీలను మరింత విస్తరించవచ్చని శాస్త్రజ్ఞుల ఆశాభావం. అయితే.. మొదటగా వెళ్లిన వారికి తినుబండారాలతో పాటు ఆక్సిజన్‌కూడా సరఫరా చేయాలి. అసలు ముందుగా వారికి కుజగ్రహం మీది నివాసయోగ్యమైన ప్రాంతం కోసం వెదకాలి. 2030 నాటికి కుజగ్రహం చందమామ మీదకు వ్యోమనౌకను పంపి కుజుడి మీద నివాసయోగ్యమైన ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలని భావిస్తున్నారు. అక్కడ నివసించే వారికి నీరు కావాలి కాబట్టి మంచు గుహలు అయితే.. బాగుండని శాస్త్రజ్ఞుల అంచనా. మార్స్ మీద ఓజోన్ రక్షణ కవచం ఉండదు కాబట్టి, మంచుగుహల్లో అయితే.. రేడియేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. ఎంచక్కా చుట్టుపక్కల మంచును కరిగించి నీటిని తయారు చేసుకుని జీవిస్తూ భవిష్యత్‌లో వ్యవసాయం చేయొచ్చు లేదా అక్కడి ఖనిజాలను భూమీ్మదకు తరలించొచ్చు. అప్పుడు భూమికి అది ఒక సరఫరా కేంద్రంగా పనిచేసే కాలనీగా రూపాంతరం చెందుతుంది.

అయితే.. ఇదంతా అనుకున్నంత తేలికేం కాదు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు లక్ష డాలర్లు (సుమారు 45 లక్షల రూపాయలు) మాత్రమే గ్రాంటు లభించింది. ముందు అవసరమైన నిధులు సాధించాలి. సుర్యుడి చు ట్టూ కుజుడు పరిభ్రమణం ఆధారంగా అది భూమి నుంచి 5. 44 నుంచి 40కోట్ల కిలోమీటర్ల దూరాన ఉంటుంది. దీంతో తక్కువ దూరంలో ఉన్నప్పుడే ప్రయాణం పెట్టుకోవాలి. ముం దుగా వ్యోమనౌకను తయారు చేయడం, అందులో ప్రయాణించే మార్స్‌లోనే జీవించే మనుషుల కోసం వెదకడం ఇదంతా ఒక మహా యజ్ఞంలా చేయాలి. ఇదంతా సాధ్యమైతే మార్స్‌ను మానవులు ఆక్రమించుకోవడానికి బీజం పడినట్లే. అది భూమికి ఒక కాలనీగా మారడం భవిష్యత్తరాలు చూడొచ్చు.

# మనిషి మరక

"ఒక వారం రోజులకి నేను, రవి, మాధవ్ కుటుంబాలతో కేరళ వెళ్ళొద్దామని నిశ్చయించుకున్నాం. నీకు కేరళ రాష్ట్రం గురించి బాగా తెలుసు కాబట్టి నువ్వు మాతో వస్తే మాకు ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. వస్తావా?" అనడిగేడు రంగనాథం.

"రాను. ఆ ఆఖరి ట్రిప్ తరువాత మళ్ళీ కేరళ రాష్ట్రానికి వెళ్ళకూడదని నిశ్చయించుకున్నాను" అని సమాధానమిచ్చేడు రావ్.

రావ్ మితభాషి. ఎవరినీ నొప్పించే స్వభావం కాదు. గత పదేళ్ళుగా రమకి తెలిసిన రావ్ అంత నిక్కచ్చిగా, పుల్ల విరిచినట్లు ఆ ఒక్క వాక్యం అలా చెప్పడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఆ వాక్యం చేప్పేక పరాకుగా గతంలోనికి చూస్తున్న రావ్ మొహంలో విషాదం స్పష్టంగా కానవచ్చింది మిత్రబృందానికి.

"సున్నితంగా, నిశితంగా ఆలోచించే వ్యక్తులంటే నా కిష్టం. మనల్ని సంభాషణలోనికీ రాకుండా, ఆపకుండా మాట్లాడే వాళ్ళతో మన భావాలని ఎలా పంచుకోగలం?" అనడిగేడు రావ్.

"స్వంత గొంతు అంటే కొందరికి చాలా ఇష్టం. రాజకీయనాయకుల్ని చూడు, మైక్‌ని ఎలా అదరకొడతారో" అన్నాడు రంగనాథం.

"చెట్టుకున్న కాయల్ని కోసినా, రావు పొదుగు నుంచి పాలు ఆగకుండా చివరి వరకు పితికినా వాటికి నొప్పి కలుగుతుందన్న సంగతి మీకెవరైనా చెబితే మీరేమంటారు" అన్నాడు రావ్.

"ఇలాంటి చిన్న చిన్న వాటి గురించి మథనపడుతూ కూర్చుంటే మనం ఈ ప్రపంచంలో బ్రతకలేం. ఇంతకీ నీతో ఈ వాక్యాలు ఎవరన్నారు?" అనడిగేడు రవి.

"సున్నితమైనది, మృదుమధురమైనది, కపటం లేనిది, ఆంక్షలు లేనిది, ప్రతిఫలం ఆశించని బంధం ఈ లోకంలోఉంటుందా రంగనాథం?" అంటూ మెల్లిగా గొణిగేడు రావ్.

"దెయ్యాలున్నాయంటే నమ్ముతావా?" అనడిగేడు మాధవ్.

"అదేం ప్రశ్న?"

"అది ఎంత నిజమో, నువ్వు చెప్పేది అంతే సాధ్యం"

"ఏదైనా అనుభవంతో అది సాధ్యమవుతుందని గ్రహించేంతవరకు ఎవరు ఎంత చెప్పినా అది అసాధ్యమని గాఢంగా నమ్మి వాదించేవాళ్లే ఈ ప్రపంచంలో ఎక్కువ రంగనాథం" అన్నాడు రావ్ సంభాషణని పొడిగిస్తూ.

"మనకి ఏది మంచో, ఏది చెడో, ఏది నమ్మాలో, ఏది నమ్మకూడదో ఆలోచించే శక్తి ఉంది. ఎవరో ఏదో చెప్పినంత మాత్రాన గుడ్డిగా నమ్మేస్తామా?" అనిడిగేడు రవి.

"అదే విచిత్రం రవీ! మనకంటె పెద్దవాళ్ళు, సంఘంలో తెలివైన వాళ్ళుగా చెలామణి అవుతున్నవాళ్ళు పదే పదే చెప్పి, తాము చూడనివి చూసినట్లు చిత్రించి మన ఆలోచనల్ని మలుస్తారు. ఇది నే కనుక్కున్నదేమీ కాదు. చరిత్ర తిరగేసి చూస్తే ఏవో సిద్ధాంతాల పేరిట జరిపే ఘోరాలే దానికి ఒక నిదర్శనం. తమకి నచ్చని ఏ ఆలోచననైనా, ఏ చర్య అయినా కనిపిస్తే వాటిని నలిపేసి నులిమేసేంత వరకు సమాజం ఊరుకోదు" అన్నాడు రావ్.

ముక్తసరిగా మాట్లాడే రావ్ ఆవేదన అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది.

"కేరళ రాష్ట్రం చూడడానికి వెళ్తున్నాం, మాతో వస్తావా? అనడిగితే అర్థం పర్థం లేని దిక్కుమాలిన ఊకదంపుడు కొడుతూ స్వేచ్ఛలేని సమాజానికి వచ్చేవు. అసలింతకీ మాతో వస్తున్నావా? లేదా? చెప్పు" అంటూ రంగనాథం గదమాయించేడు. మిత్ర బృందంలో అందరికన్నా పెద్దవాడైన రంగనాథం ఇతరులని గదమాయించడం మామూలే!

"రానని నిశ్చయించుకున్నానని చెప్పేనుగా"

"ఏం ఎందుకు రావు?"

సమాధానమీయకుండా రావ్ కళ్ళు మూసుకున్నాడు.

"రాకపోవడానికి సరిఅయిన కారణం చెప్పు, లేకపోతే మాతో పాటు నీకూ టిక్కట్ కొనేస్తాం" అన్నాడు మాధవ్. మెల్లిగా కళ్ళు తిప్పి రావ్ మొదలు పెట్టేడు.

"ఆవేళ ఉదయం నే అరటిపళ్ళు కొనకపోయినా, ఆ ఊరిలో ఉన్న మంచి హోటల్‌కి లంచ్ కోసం వెళ్ళకపోయినా నేను మీతో కేరళ రాష్ట్రానికి వచ్చేవాడిని" అన్నాడు రావ్.

"ఇంకా మడతపేచీల భాషతో చితకకొట్టేస్తున్నావు. టెలిగ్రాప్ భాషలో మాటలాడకుండా, నసగకుండా విశదంగా చెప్పు" అన్నాడు రంగనాథం.

రవి, మాధవ్‌లు తలలూపేరు.

"కేరళ రాష్ట్రంలో ఒక ప్రదేశం చూడడానికి ఆరేళ్ళ క్రితం వెళ్ళినపుడు ఆ ప్రదేశంలో వున్న మంచి హోటల్‌కి లంచ్ చేద్దామని వెళ్లేను. ఉప్పుడు బియ్యం, కొబ్బరి నూనె నాకు సరిపడవు. ఆ

# కథాప్రహేళిక



217

ముగింపు తేదీ : 10 - 02- 2011

**పాఠకవర్యులారా!**

**కథాప్రహేళికలో కలం పెట్టండి!!**

1. 'కథాప్రహేళిక'లో ప్రకటింపబడే కథల మీద రెండు పేజీలకు మించని విశ్లేషణలు పంపాలి.
2. బహుమతి పొందిన రెండు విశ్లేషణలకు చెరొక నూటపదహారు రూపాయలు విలువచేసే కథాసంకలనాలను అందజేయడం జరుగుతుంది.

**కూపను జతచేయడం మరువకండి!**

హోటల్లో వాటిని అతి తక్కువగా ఉపయోగిస్తారు. బైరు ప్రజలు సీట్ల కోసం నిరీక్షిస్తున్నారు. 'నేను ఒక్కడినే' అని వెయిటర్‌తో చెప్పగానే 'ఖాళీలు లేవు, కాస్సేపాగండి' అంటూ లోపలికి వెళ్ళి తిరిగి వచ్చి, 'మీరు టేబిల్ ఇంకొకళ్ళతో పంచుకోగలరా?' అనడిగేడు.

'నాకేమీ అభ్యంతరం లేదు' అన్నాను. నన్ను ఇద్దరే కూర్చుని భోజనం చేసే టేబిల్ దగ్గరకి తీసుకెళ్ళి కుర్చీ లాగి కూర్చోమన్నాడు. ఎదుట కుర్చీలో 'ఆమె' ఉంది – భోజనం కోసం ఎదురుచూస్తూ అటూ ఇటూ పరిసరాలని పరికిస్తోంది.

"హల్లో" అన్నాను సంభ్రమంతో.

"హల్లో" అంటూ 'లో' అక్షరాన్ని ఒత్తి పలుకుతూ అంతే ఆనందంగా పలకరించిందామె.

"అరటిపళ్ళు అరిగిపోయేయా?" అంటూ చిరునవ్వుతో సంభాషణ మొదలుపెట్టింది.

"యస్" అంటూ ఆమెకి ఎదురుగా కుర్చీలో ఆసీనుడనయేను.

ఆమెతో పరిచయం అది రెండవసారి. ఆవేళ ఉదయం దాదాపు పది గంటలకి అరటిపళ్ళు కొనడానికి అక్కడకి వచ్చిన ఆమె కలగజేసుకుని తనకి అంతంత మాత్రం వచ్చిన ఇంగ్లీషు, అరవం ఆధారంతో నాతో, కొట్టువానితో కుస్తీపడి మూడు అరటిపళ్ళని నాచేత కొనిపించింది.

"థాంక్స్" అంటూ ఒక అరటిపండు ఆమెకి అందిచ్చేను.

మొహమాటపడుతూ అరటిపండుని అందుకుందామె.

మళ్ళీ ఇక్కడ ఆమె కనపడడం నన్ను ఆశ్చర్యంలో ముంచింది. భాషకి అందని, కళ్ళతో ప్రదర్శించతగిన ఒక రకమైన సంకేత భాషతో పాటు, ఇంగ్లీషు అరవం కలగాపులంగా ఉన్న భాష మా మధ్య నెలకొంది. భోజనంలో నాకు కావలసిన పదార్థాలు వెయిటర్‌కి చెప్పి తెప్పించడంతో సంభాషణ గలగలాసాగి, పరిచయం పెరగడానికి అదే మొదటి నాంది.

'యాదృచ్ఛికమా? విధా? రాసిపెట్టి ఉందా?' లాంటి ప్రశ్నలు ఉదయించకుండానే భోజనం చేయడం పూర్తయింది.

చుట్టూ చూస్తే హోటల్లో ఇద్దరు ముగ్గురు మాత్రమే కనిపించేరు. సమయం తొందరగా పరిగెత్తిందని గ్రహించేను. తెలియని ప్రదేశాలకి వెళ్ళడం నా హాబీ అని, అదే పనిమీద ఆ ఊరు వచ్చేనని చెప్పేను.

ఆమె ఒక క్షణం తటపటాయించి తను అక్కడకి ఇరవై కిలోమీటర్ల దూరంలో టీచర్‌గా పనిచేస్తున్నానని చెప్పి, "ఒక్కరూ తిరగడం కష్టమనిపించదా?" అనడిగింది.

"అభిరుచులు కలవని కంపెనీతో తిరగడం కంటే ఒక్కడ్నే తిరగడం మంచిదని నా వ్యక్తిగత అభిప్రాయం. నా దగ్గర టేక్సీ ఉంది. నేను జలపాతం చూడడానికి వెళ్తున్నాను. నాకు సహాయంగా రాగలరా?" అంటూ అభ్యర్థించేను.

మళ్ళీ అరక్షణం తటపటాయింపు. భ్రుకుటి ముడిపడి విడి, విరబూయబోతున్న గులాబీలా విచ్చుకుని, "సరే" అంది కుర్చీలోంచి లేస్తూ.

"అడగగానే ఆమె అలా ఒప్పుకుందంటే...." అనబోయేడు రంగనాథం.

"షటప్! నన్ను కేరళ రాష్ట్రానికి రాకపోవడానికి కారణమడిగేరు, చెబుతున్నాను. అనవసరమైన వ్యాఖ్యలు విసరవద్దు" అన్నాడు రావ్.

రావ్ మొహంలో తీవ్ర కంపన, తనని తాను నిగ్రహించుకోవడానికి బలంగా పిడికిలి పట్టి ముడవడం, కండరాలు బిగిసిపోవడం చూసి, "సారీ, చెప్పు ఏమైందో" అన్నాడు రంగనాథం తగ్గిపోతూ.

తీయని జ్ఞాపకాలు నెమరుకి అందుకున్నాయి కాబోలు, రావ్ మొహంలో కోపం, కాఠిన్యం కరిగి ఆహ్లాదం, చిరునవ్వు వాటి స్థానంలో చోటు చేసుకున్నాయి.

"జలపాతం ఉన్న చోటు అక్కడికి ముప్ఫయి కిలోమీటర్ల దూరం. దారంతా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

డా. ఎ. సుబ్బారావు






తల్లీతండ్రీ గురువూ దైవం - వీరి గొప్పతనం పుచ్చుకునేవారిలో కంటే ఇచ్చేవారిలోనే ఎక్కువ!

- వసుంధర

గోడ మీద ఫోటో.

ఆ ఫోటోపట్ల ఉత్సాహం, ఉత్సుకత కనబరిచింది ఫాతిమా.

కొత్త కోడలు ఆ ఫోటో గురించి పట్టించుకోవడం చూసి చకితురాలైంది జరీనా బేగం.

కోడలు అంటే తనకు ఇష్టం. తను అడుగు పెట్టిన తర్వాతే ఈ ఇంటికి ఒక కళ, తేజస్సు, చైతన్యం వచ్చేయని భావిస్తుంది జరీనా.

కొడుకు, కోడలూ ఇద్దరూ ఉద్యోగస్తులే.

తనకు అంతో, ఇంతో అందుబాటులో ఉండేది ఒక్క కోడలే.

అన్వర్ కొడుకు కాదు. ఒక యంత్రం. ఇంట్లో ఉండేది తక్కువ. బయట తిరిగేది ఎక్కువ. ఒక్కటే హడావుడి. ఏమిటో ఉరుకులు, పరుగులు. అదేమి మాయదారి ఉద్యోగమో ఇంట్లో ఉన్నప్పుడైనా స్థిమితంగా ఉండడు. సెల్‌ఫోన్‌కి అతుక్కుపోతాడు. ఆ మాత్రానికి ఇంటికి రావడం ఎందుకూ? చివరికి భోజనం చేస్తున్నప్పుడు కూడా సెల్. తృప్తిగా భోజనం చేయడు. తృప్తిగా మాట్లాడడు...తన ముద్దుల కన్న కొడుకు.

రోజూ కొడుకుని చూసుకొని మురిసిపోవాలి తప్ప మాటా, పలుకు ఉండదు.

'ఒకే నెలకొక్కసారైనా ఈ తల్లితో మాట్లాడూ' అని అడిగితే -

సోగ్గా, భూజాలు ఎగరేస్తూ 'ఏమిటి మాట్లాడాలి?' అంటాడు అన్వర్.

అవును అమ్మతో ఏమి మాట్లాతావ్? మాటలంటే వ్యాపారం, మాటలంటే వ్యవహారం, మాటలంటే మనీ మేకింగు.

అమ్మే కాదు, మనసులు, మమతలు, అనురాగాలు, ఆత్మీయతలు అనేవి గుండెలోంచి వస్తాయనే విషయం మర్చిపోయేడు కొడుకు. పక్కనున్న మనుషుల్ని పట్టించుకోడు. ఎదురుగా ఉన్న వస్తువుల్ని ప్రేమిస్తాడు. వస్తు వ్యామోహంతో ఆ ప్రపంచంలో మునిగి తేలుతాడు.

అంచేతనే గోడ మీద ఫోటో విషయమై తల్లితో గొడవ పడ్డాడు.



అద్భుతంగా ఇంటీరియర్ డికరేషన్ చేయబడిన హాలులో, దిష్టి బొమ్మలా వేలాడుతున్న ఆ ఫోటోను తీసిపారేయమంటాడు. జరీనా ఒప్పుకోదు.

'అతిథులు ఎవరైనా ఇంటికి రాగానే ముందుగా తిరిగేది హాలు. అందంగా ఉండొద్దూ, అసహ్యంగా ఆ ఫోటో ఏమిటీ' అంటాడు అన్వర్.

జరీనాకి అన్వర్‌పై కోపం.

వాడికి మనుషుల గొప్పతనాలు, త్యాగగుణాలు అక్కరలేదు. మానవసంబంధాలన్నీ వస్తుసంబంధాలుగా రూపాంతరం చెందుతూ పోవడాన్ని ప్రత్యక్షంగా కొడుకు ద్వారా చూస్తోంది. అయితే కొత్త కోడలు ఫాతిమాను చూసేక, మనుషుల మధ్య ప్రేమానుబంధాలు, అభిమానాలు, అనురాగాలు ఇంకా ప్రపంచంలో మిగిలివున్నాయనే భావనతో ఊరట.

గోడకు వేలాడుతున్న ఆ పాత ఫోటోతో తనకున్న అనుబంధ మేమిటో కోడలు అడిగి తెల్సుకునే ప్రయత్నం చేయడం జరీనాకు ఆనందాన్ని కలిగించింది.

కోడలు ఫాతిమాని ఆత్మీయంగా దగ్గరకు తీసుకుంది. పాతికేళ్ళ వెనక్కి, గతంలోకి వెళ్లింది జరీనా. నిన్న, మొన్న జరిగినట్టు అంతా గుర్తు తనకు.

❖ ❖ ❖

కటిక చీకటి.

కర్ఫ్యూ పడగ నీడ.

జరీనాను తరుముతూ దుండగులు.

దుండగులకు అందకుండా జరీనా పరుగులు.

ప్రాణభయం. పరిగెట్టే శక్తి లేదు. రోడ్డు పైనుంచి ఒక సందులోకి తిరిగింది. ఒక ఇంటి తలుపులు తట్టింది.

తలుపులు నెమ్మదిగా తెరుచుకున్నాయి.

జరీనా బాణంలా లోపలికి దూసుకుపోయి, తనే తలుపులు వేసేసింది.

ఎదురుగా స్వామిజీ!

చేతులెత్తి దండం పెట్టింది.

తనని తోడేళ్లు తరుముతున్న విషయం తెలియజేసి ఆశ్రయం కోరింది.

ముఖమైన కన్పించని వస్త్రధారణ. పూర్తిగా బురఖా.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# యుగధర్మం నవ్వింది

నైతికమనెది ఆదర్శసమాజాన్ని అస్పష్టంగా నిర్వచిస్తుంది. అయితే అవసరాల పునాదులమీద నెలకొన్న ఆర్థికవ్యవస్థ సమాజపు వాస్తవ రూపురేఖల్ని నిర్ధారణ కావిస్తుంది. వ్యక్తినుంచి, సమాజంలోంచి, ప్రపంచందాకా ఈ ద్వంద్వం అనునిత్యమూ గోచరిస్తూనే ఉంటుంది.

"కావల్సినప్పుడల్లా మీరు మా ఆటోల్లో ఎక్కి, దిగాల్సినచోట దిగి, దర్జాగా ఛార్జిలివ్వకుండా వెళ్ళిపోతున్నారు. ఒక్క మనిషిని ఎక్కువగా ఎక్కించుకొన్నందుకు జరిమానా వెయ్యడమే కాకుండా, బూతులు తిట్టడం ఏమంత న్యాయం?" అని ప్రశ్నించిన ఓ ఆటో డ్రైవర్‌మీద తప్పతాగి ఉన్న ఓ పోలీసు చెయ్యి చేసుకోవడంతో, ఆటోడ్రైవర్ల యూనియన్ సమ్మె ప్రకటించింది.

రెండు రోజులుగా నలతజ్వరంతో, ఒళ్ళు నొప్పులతో యింట పడున్న నాగరాజు తెల్లవారుఝామునే లేచి సిద్ధమౌతుండగా, భార్య మల్లి ఆందోళనగా అంది, "గొడవలు జరిగే అవకాశముందికదా? వంట్లోనూ నలతగా ఉందాయె, అనవసరంగా ఎందుకు వెళ్లడం?"

"ఈ ఆటోలొచ్చింతర్వాత సైకిలురిక్షావాళ్ళ డొక్కలు మాడుతున్నాయి! వాళ్ళు సమ్మె చేస్తున్న కారణంగా మనకేవో నాలుగు బేరాలు తగుల్తాయి. ఆ జ్వరం బిళ్ళ ఒకటిలా పడెయ్యి. స్టేషన్ దగ్గర కాసిని టీ నీళ్ళు తాగి వేసుకొంటా" – అన్నాడు నాగరాజు.

"ఏదో రెండు మూడు రోజులు వాళ్ళు సమ్మె చేస్తే మూన్నాళ్ళు ముచ్చటేతప్ప, మన భాగ్యాలేమీ పెరిగిపోవు! ఖాళీ కడుపున మాత్రేసుకోవడం మంచిది కాదు. ఏదైనా తిను" అంటూ, దీపంగూట్లో ఉన్న ఆస్ప్రో బిళ్ళనీ, ఓ రెండు రూపాయల కాసునీ తీసి భర్తకి అందించింది.

'రెండు బిళ్ళసైజు యిడ్లీలతోనే ఈ మాత్రకూడా!' అని లోలోపలే అనుకొంటూ, నాగరాజు రిక్షా తీసుకొని బయలుదేరాడు. ఆ మాటలు పైకని భార్య మనసును మరింత నొప్పించడం నాగరాజు కిష్టం లేకపోయింది.

రాత్రి ఇంటిగట దాటిన తర్వాత, చెరువుగట్టుకి కాస్త దూరంగా ఉన్న పాకల వరుసకి చివరగా ఉన్న తన గుడిసె చేరాడు నాగరాజు.

గుడిసె ముందున్న వేపచెట్టుకింద అలికిన నేలమీద ఈతచాప పర్చుకొని ఏనుగుకునుకు తీస్తున్న మల్లి, రిక్షా చప్పుడు విని లేచింది.

నాగరాజు సన్నని యినపగొలుసుతో రిక్షాని వేపచెట్టు మానుకి కట్టి తాళం వేశాడు. మట్టి అరుగుమీదనున్న కుండలోంచి చెంబుడు నీళ్ళు తీసుకొని, కిందనున్న నాపరాయి మీద నిల్చుని కాళ్ళూ చేతులూ కడుక్కొని, పోయి ఈతచాప మీద చతికిలబడ్డాడు.

ఎలక్ట్రాన్

కుండపక్కనున్న చెక్కపెట్టె మూత తెరిచి, అన్నమున్న అల్యూమినం గిన్నెనీ, గొంగూరపచ్చడున్న అరిటాకు పొట్లాన్నీ, మజ్జిగనీళ్ళున్న మట్టిపడితనీ ఒకటొకటిగా తీసి భర్త ముందుంచింది మల్లి.

"దీపంబుడ్డి తెచ్చేదా?" అని మల్లి నెమ్మదిగా ప్రశ్నించింది.

"యింతగా వెన్నెలుండగా వేరే దీపం ఎందుకు?" నాగరాజు అన్నంలో గోంగూర పచ్చడి కలుపుతూ అన్నాడు. రెండు ముద్దలు తిన్న తర్వాత ఒక్క క్షణం ఆగి ప్రశ్నించాడు.

"నువ్వింతకీ ఎంగిలి పడ్డావా?"

"ఈమాట మొదటి ముద్ద తినేముందరడగాలి!" మల్లి చిరుకోపం ప్రదర్శించింది.

"గిన్ని ఖాళీచేసింతర్వాత అడిగితే, అలిగినా అర్థముంటుంది! సరే, యిలా దగ్గరగా కూర్చుని నువ్వూ రెండు ముద్దలు తిను, ఎప్పుడనగా తిన్నావో ఏమో?" అన్నాడు నాగరాజు లౌక్యంగా.

కుండలోంచి ఓ గ్లాసుడునీళ్ళు తీసుకొనివెళ్ళి, నాగరాజుకెదురుగా కూర్చుని, మల్లి నోరు తెరిచింది. ఏవో ఊసులాడుకొంటూ యిద్దరూ గిన్ని ఖాళీ చేశారు. 'మొదట్లోనే అడిగాను కాబట్టి సరిపోయింది. లేకపోతే, పాపం ఆకలి కడుపుతో ఉండిపోయేది!' అనుకొన్నాడు నాగరాజు.

భోజనం ముగిసిన తర్వాత, మల్లి పాత్రలనన్నిటినీ అరుగుమీదకు చేర్చి, ఈతచాపని ఓ మాసిన దుప్పటితో దులిపి

(మిగతా భాగం పత్రికలో చదవండి)

ప్రత్యేక రచన



# పింగళిగారి నాటకాలు

ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

**'పింగళి'** – ఈ ఇంటిపేరు వినగానే మనకు నలుగురు ప్రముఖులు వెంటనే గుర్తుకు వస్తారు. మహాకవి పింగళి సూరన, సాహిత్య విమర్శకులు పింగళి లక్ష్మీకాంతం, జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య, సినిమా రచయిత పింగళి నాగేంద్రరావు.

ప్రస్తుత సందర్భం, శ్రీ పింగళి నాగేంద్రరావుగారికి సంబంధించినది. వీరి పేరు వినగానే సినిమా ప్రియులకి పాతాళభైరవి, గుణసుందరి, మాయాబజార్ చిత్రాలు గుర్తుకు రావడం అనివార్యం.

అయితే – రంగస్థలానికి సంబంధించిన పెద్దతరం వారికి కొద్దిమందికి 'వినికిడి'గా నైనా ఆయన, మంచి రంగస్థల నాటకాలు వాశారని తెలిస్తే తెలిసి ఉండవచ్చు. బహుశః – ఆయన వ్రాసిన 'వింధ్యారాణి' రంగస్థల నాటకాన్నే, కొద్ది మార్పులతో, వైజయంతీ మూవీస్‌వారు 1940 దశకంలో సినిమాగా తీశారని కొందరైనా విని వుంటారు. 1942లో 'భలే పెళ్లి' అనే లఘుచిత్రానికి కథ, పాటలు, మాటలు వ్రాశారని చాలామందికి తెలిసి ఉండదు.

అసలైన రంగస్థల రచయితగా పింగళి నాగేంద్రరావుగారి చరిత్ర 1923లో ప్రారంభమై, 1924–1946 మధ్యకాలంలో, సుప్రసిద్ధ బందరు నటులు డి.వి.సుబ్బారావుగారు స్థాపించిన 'ది ఇండియన్ డ్రమెటిక్ కంపెనీ' ద్వారా వెల్లడైంది. ఆ కంపెనీలో, ఆ కాలంలో నాగేంద్రరావుగారు రచయితగానే కాక, సంస్థ కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఆయన 'సినిమా రచయిత' జీవితం 1946 నుంచి ప్రారంభమైంది.

ప్రస్తుత సమీక్షకు నాగేంద్రరావుగారి సినిమా రచనా వ్యాసంగంతో పనిలేదు.

***ఇక ప్రస్తుతం :***

"నేను నాటకకర్తను కాను. రచయితను కాను. కవిని అంత కన్నా కాను. మంచి పాఠకుణ్ణి మాత్రమే" – అని విన్నవించుకుని, – తన 'మూడేళ్ళ తపస్సు' ఫలంగా – భరద్వాజ అనే గుప్త నామధేయులు ఒకరు – ఈ 2010 మార్చి నెలలో నాగేంద్రరావుగారు రచించిన మొత్తం తొమ్మిది నాటకాలను 'పింగళీయం' పేరిట రెండు సంపుటాలుగా ప్రకటనం చేశారు. చాలా శ్రమించి, తిరిగి, వేరువేరు 'ఆకరాల' నుంచి భరద్వాజగారు వీటిని సేకరించారు. ఇది సాధారణ శ్రమ కాదు. ఒక రచయితపై గల గాఢాభిమానం, ఆయన చేత ఈ పని చేయించింది. పింగళి నాగేంద్రరావుగారు భౌతికంగా మరణించిన నలభై ఏళ్ళకు ఒక ఫలప్రదమైన పని జరిగింది.

***ఇంకొక విశేషం :***

సంపాదించిన నాటకాలన్నింటిని గుచ్చెత్తి ప్రచురించడంతో మాత్రమే ఆగక – నాగేంద్రరావుగారి జీవితం, రచనా వ్యాసంగం వివరాలను వ్యాసాల రూపంలో ఈ సంపుటాల రెండింటిలో అనుసంధించారు. అంతేకాదు, మల్లాది రామకృష్ణ శాస్త్రిగారు, డి.వి.సుబ్బారావుగారి అబ్బాయి డి.వి.నటరాజశేఖర్ గారు, స్వయంగా సంకలన కర్త అయిన భరద్వాజగారు, వ్రాసిన విశేష వ్యాసాలకు తోడుగా, – శ్రీ జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రిగారు డి.వి.సుబ్బారావుగారికి స్మృత్యంజలిగా వ్రాసిన వ్యాసం (1946?), తొలి సంపుటిలో చేర్చారు. అలాగే, పింగళి నాగేంద్రరావుగారు *'సుబ్బారావుగారి గురించి'* స్వయంగా వ్రాసిన స్మృత్యంజలిని, *'చిత్రనిర్మాణంలో దర్శకుని ప్రాధాన్యం'* గురించి వ్రాసిన వ్యాసాన్ని, ముట్నూరివారి *'స్మృత్యంజలి'*, రచయిత డి.వి.నరసరాజుగారు కథనం చేసిన *'పింగళివారి గురించిన జ్ఞాపకా'*లను, రెండవ సంపుటిలో జేర్చారు.

ఇప్పుడీ 'పింగళీయం' రెండు సంపుటాలూ వ్యక్తిగా, రంగస్థల నాటక రచయితగా, నాగేంద్రరావుగారి సమగ్ర దర్శనం చేయిస్తాయనడంలో సందేహం ఏ మాత్రమూ లేదు. కాగా, – ఈ విలువైన రెండు సంపుటాల 'నిండుగా' – చదవరికి తిక్కెత్తించే స్థాయిలో – దర్శనమిచ్చే అచ్చుతప్పుల ప్రహసనం ఏ స్థాయిలో జరిగిందో, ఈ సమీక్ష చివరలో తెలియ జేస్తాను. ముందు, నాగేంద్రరావుగారి నాటకీయ ప్రతిభ గురించి వెల్లడించడం అత్యవసరం.

ముందుగా 'పింగళీయం' మొదటి సంపుటిలో ఉన్న నాటకాల

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*